సీతారామ ప్రాజెక్టుని కిన్నరసాని ప్రాజెక్టుకి అనుసంధానం చేయాలి

పాల్వంచ మండలంలో 20వేల ఎకరాలకు సాగునీరు అందించాలి: సిపిఎం డిమాండ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 4 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టుని కిన్నెరసాని ప్రాజెక్టుకి అనుసంధానం చేసి మండలంలో 20వేల ఎకరాలకి సాగునీరు అందించాలని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరం సత్యనారాయణ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.

శుక్రవారం పాల్వంచలో స్థానిక మంచి కంటి భవన్లో నాగార్జున అధ్యక్షతన జరిగిన మండల సిపిఎం జనరల్ బాడీ సమావేశంలో అన్నవరం సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టును ఈ జిల్లాలో మూడున్నర లక్షల ఎకరాలకి సాగునీరు అందించాలని ఆయన అన్నారు జిల్లాలో ఇప్పటికే ఉన్న కిన్నెరసాని మూగమామిడి పెద్ద చెరువు తుమ్మలచెరువు జలగం వెంగళరావు ప్రాజెక్టు సింగభూపాలెం ప్రాజెక్టు రాళ్లపాడు ప్రాజెక్టు వంటి పలు ప్రాజెక్టులకు చెరువులకు అనుసంధానం చేసి జిల్లా లో సాగునీటి కొరత లేకుండా ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికే సాగులో ఉన్న భూమితో పాటు కొత్త ఆయకట్టని సేద్యంలోకి తీసుకురావాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లాలో ప్రాజెక్టు నిర్మించి ఈ జిల్లా భూభాగం నుండి భూములు ప్రాజెక్టుకి కొనుగోలు చేసి నీళ్ళని మాత్రం ఈ జిల్లాకు ఇవ్వకుండా పోవడం ఈ జిల్లాకి ద్రోహం చేయడమేనని ఆయన పేర్కొన్నారు ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి జిల్లాకు అన్యాయం జరుగుతుంటే చోద్యం చూస్తున్నారని ఆయన తెలిపారు జిల్లాలో పుట్టి పెరిగిన రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఇచ్చిన ఈ జిల్లాకి అన్యాయానికి కారణం మంత్రి తుమ్మలని ఆయన తెలిపారు ఈ జిల్లాను అభివృద్ధిలోకి తీసుకురావడానికి మేజర్ మైనరు కాలువల నిర్మాణానికి భూమి కొనుగోలు చేయడానికి కావలసిన బడ్జెట్టు తక్షణం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు బడ్జెట్ కేటాయించకుండా నీళ్లను చేసుకోవడం నీటి దొంగతనం చేసినట్టు భావించాల్సి వస్తుందని ఆయన తెలిపారు మంత్రి తుమ్మల ఇప్పటికైనా జిల్లా అభివృద్ధికి పాటుపడాలని అందుకు జిల్లాలో అవసరమైన కాలువల నిర్మాణానికి తక్షణం బడ్జెట్టు కేటాయింపజేసి అభివృద్ధికి తోడ్పడాలని ఆయన హితవు పలికారు లేకపోతే తుమ్మల జిల్లా ద్రోహిగా చరిత్రలో మిగులుతాడని ఆయన తెలిపారు ప్రభుత్వం స్పందించకుంటే జిల్లా వ్యాప్తంగా సాగునీటి సాధన కోసం మహా ఉద్యమాన్ని సృష్టిస్తామని జిల్లా ప్రజల తరఫున జరిగే పోరాటానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు పాల్వంచ మండలంలో గతంలో కిన్నెరసాని ద్వారా పదివేల ఎకరాలకి సాగునీరు అందించారని ప్రస్తుతం నిలుపుదల చేయడం జరిగిందని ఆయన తెలిపారు సీతారామను కిన్నెరసానికి అనుసంధానం చేయడం ద్వారా పాల్వంచ మండలంలో 20వేల ఎకరాలు సాగులోకి రావడానికి అవకాశం ఏర్పడుతుందని తద్వారా ప్రజల అభివృద్ధి చెందడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి పాకాల వెంకట్రావు నాయకులు మౌలాలి కంటే శ్రీను నాగభూషణం తట్టుకోల మలు చిన్న కుర్రాజులు భద్రయ్య దేవా చుక్క పాయం నరసింహారావు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హుస్నాబాద్ వార్షికోత్సవ కార్యక్రమం

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ ఐదు హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు ప్రభుత్వ బాలికల పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు మరియు ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ కి ధీటుగా తయారు చేయాలని అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల విద్యుత్ బిల్లులు ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్ లు చేపట్టి వారిలో ఉన్న అసంతృప్తి తొలగించింది. అన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచండి..మీకు మద్దతుగా నేనుంటా.. ప్రతి గ్రామంలో తల్లిదండ్రులను కలిసి ఉపాధ్యాయులు ఒక భరోసా ఇవ్వండి.. పది మంది ఉపాధ్యాయులు ముప్పై మంది విద్యార్థులు ఉంటే అసహేతుకంగా ఉంది.. విద్యార్థుల సంఖ్యను పెంచి పోటీతత్వాన్ని పెంచేలా శ్రమ పడండి.. మీతో పాటు నేను వస్తా..

అందరం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి వచ్చిన వాళ్ళమే..

ఉపాధ్యాయులు ఎన్నో ట్రెయిన్డ్ పరీక్షలు రాసి వచ్చారు... ప్రభుత్వం ఇంత మౌలిక వసతులు కల్పిస్తున్న విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. రేపు తెలంగాణ భవిష్యత్ కి మీరే ఆస్తి అందరూ బాగా చదువుకోవాలి.. మీ తల్లిదండ్రులు కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారు.. తల్లిదండ్రులకు ,విద్యార్థులు పుట్టిన ఊరు కు మంచి పేరు తేవాలి.. బాగా చదువుకొని భవిష్యత్ కి పునాదులు వేయండి మీ అందరికీ శుభాకాంక్షలు..

ఘనంగా వేణుగోపాలస్వామి కళ్యాణ మహోత్సవం

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా : ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణం ఘనంగా శుక్రవారం రోజున నిర్వహించారు. ఆలయ అర్చకుడు బుగ్గ వాసు శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు రాచర్ల రఘురామ శర్మ, బుగ్గ కృష్ణమూర్తి శర్మ, నరహరి శర్మ, రవీందర్ శర్మ, రము శర్మ, బుగ్గ ఆంజనేయులు శర్మ , బుగ్గ శ్రీనివాస్, నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం గరుడ రథాన్ని పురవీధుల గుండా మంగళ హారతులతో కన్నుల పండుగ ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భజన పాటలతో స్వామివారి రథాన్ని ఊరేగించారు. స్వామి వారి కళ్యాణం లో మహిళలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కళ్యాణ అనంతరం కొండ ఆంజనేయులు గౌడ్ రమాదేవి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంకాలం అంగరంగ వైభవంగా మంగళ హారతులతో , భజన పాటల నడుమ స్వామివారిని రథంపై పురవీధుల గుండా ఊరేగించారు. చిన్నారుల నృత్యలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ స్వామి, కోట సతీష్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కొండ రమేష్ గౌడ్ నాయకులు బండారి బాల్రెడ్డి, గుడ్ల శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీను పందుల సుధాకర్ గౌడ్, మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు గుండాడి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జిపిఎఫ్ ఖాతాలకు డి. డి. వో నోషనల్ ప్రొసిడింగ్ కాపీలను జడ్పీలో అందజేయాలి...

ఆర్. యు. పి. పి. టి. జి. రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...

రాయికల్(వాయిస్ టుడే): డిఎస్సీ 2002 లో సాంకేతిక కారణాల వలన కొంత మంది హిందీ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆలస్యంగా ఉద్యోగ నియామక పత్రాలు జారీ చేయడంతో వారు గౌరవ హైకోర్టు కోర్టును ఆశ్రయించడంతో 2002 డిఎస్సీలో నియామకమైన వారితో సమానంగా సర్వీసు, ఆర్థిక, పెన్షన్ ప్రొటెక్షన్ కల్పించాలని గౌరవ హైకోర్టు తీర్పు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు గా 300 మందికి న్యాయం జరిగింది. వీరు 2006నుండి 2011 మధ్యలో జాయిన్ అయ్యారు. వీరికి 17.10.2002 నుండి నొషనల్ సీనియారిటీ,ఆర్థిక, సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించారు. జగిత్యాల జిల్లాలో సుమారుగా 32 మంది ఉన్నారు. వీరు పాత పెన్షన్ అమలుకై జడ్.పి. జి. పి. ఎఫ్ ఖాతాలు జారీకై ఈ సంవత్సరం జనవరిలో జిల్లా పరిషత్తులో, జిల్లా విద్యశాఖలో దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇట్టి జడ్.పి.జి. పి. ఎఫ్ ఖాతాల జారీలో ఆలస్యం అవుతున్న విషయమై రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణలు జగిత్యాల జిల్లా జడ్పీ సి. ఈ. వో కు వినతి సమర్పించడంతో జిల్లా విద్యాశాఖాధికారి ప్రొసీడింగ్ ఆధారంగా డి.డి. వో ల ద్వారా జారీ చేయబడిన నోషనల్ ప్రోసిడింగ్ కాపి ల రెండు సెట్ల అటెస్టేషన్ ప్రతులను జడ్పీ కార్యాలయంలో రెండు రోజులలోగా అందజేయాలని అవి రాగానే హైదరాబాద్ కు పంపిస్తామని తద్వారా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు గైకొంటామని సంబందిత జడ్డీ అధికారులు పండిత పరిషత్ కు తెలిపినట్లు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.

గడ్డి నరసయ్య మరణం పార్టీకి తీరని లోటు : కేటీఆర్

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: సిరిసిల్ల నియోజకవర్గంలోని ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డి నరసయ్య మరణం పార్టీకి తీరని లోటు అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. నరసయ్య అకాల మరణం పట్ల చింతిస్తూ.. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. బీఆర్ఎస్ పార్టీ తరఫున వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

శ్రీ రామనవమి వేడుకలను విజయవంతం చేయండి

రాయికల్(వాయిస్ టుడే) అంగరంగ వైభవంగా శ్రీ రామ నవమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నాగరం విధి రాయికల్ పట్టణం ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ తెలిపారు ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6-04-2025 నాడు శ్రీ రామ సీత సమేత స్వామి వారి కళ్యాణ మహోత్సవం కలదని మరియు 12-04-2025 నాడు హనుమాన్ జయంతి విజయోత్సవ కార్యక్రమం ఉంటుందని భక్తులు, పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు ప్రముఖులకు అధికారులకు ప్రజాప్రతినిధులకు పాత్రికేయులకు ఆహ్వాన పత్రిక అందజేశారు వారితో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు

అక్రమ నిర్మాణాలపై కొరడా జులిపించిన పురపాలక సంఘం అధికారులు

అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పవు

పురపాలక సంఘం కమిషనర్ టి మల్లికార్జున్ గౌడ్

వాయిస్ టుడే ప్రతినిధి ఏప్రిల్ 5 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు మున్సిపల్ నిబంధనలను అతిక్రమించి,కాలనీవాసులకు ఇబ్బందులకు గురి చేస్తూ నిర్మించిన అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తప్పవని హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టి మల్లికార్జున్ గౌడ్ హెచ్చరించారు.శుక్రవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని 14 వ వార్డులో దశాబ్ద కాలంగా కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్డును ఆక్రమించుకుని నిర్మించిన ప్రహరీ గోడను తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ నిబంధనలో అతిక్రమించి రోడ్లపై అక్రమ నిర్మాణాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. ప్రతి కాలనీలో 30ఫీట్ల రహదారి ఉండాలని,విద్యుత్తు లైన్, మిషన్ భగీరథ వాటర్ లైన్, మురికి కాలం నిర్మాణం కోసం తగినంత విస్తరణ ఉండేలా నిర్మాణాలు జరుపుకోవాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనం (ఫైర్ ఇంజన్) వంటి వాహనాలు కాలనీలోకి వెళ్లేందుకు దారి లేక పెద్ద ఎత్తున ప్రాణనష్టం ఆస్తి నష్టం జరిగే అవకాశాలు అక్రమ నిర్మాణదారులు గ్రహించాలని తెలిపారు.పంతాలకు, పట్టింపులకు పోయి కాలనీ కాలనీవాసులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని సూచించారు.

దశాబ్ద కాలంగా రహదారి సమస్యపై అధికారులకు ఎన్నో వినతి పత్రాలు అందజేసినా,ఎందరో నాయకులకు అభ్యర్థనలు చేసిన స్పందించలేదని, కాలనీవాసుల ఇబ్బందులను తొలగిస్తూ (సీసీ రోడ్డు) రహదారి నిర్మాణాన్ని శ్రీకారం చుట్టిన సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి కి కాలనీ వాసులందరము రుణపడి ఉంటామని 14వ వార్డు లోని సాయి స్నేహనగర్ కాలనీ వాసులు అన్నారు.రోడ్డును ఆక్రమించుకుని అక్రమ ప్రహరీ గోడ నిర్మాణం చేయడంతో దశాబ్ద కాలంగా అనేక ఇబ్బందులకు గురయ్యామని, ఆటో లో కూడా ఇంటి ముందుకు రాలేని దుస్థితి ఉండేదని,అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ అవసరమైతే ఎలా అని మనసు నిండా ఆందోళన ఉండేదని తెలిపారు. కాలనీ వాస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కమిషనర్ టి మల్లికార్జున్,డైనమిక్ లీడర్ కేడం లింగ మూర్తి కి కృతజ్ఞతలు తెలిపారు.

నిరంతర విద్యుత్ సరఫరా.....

పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పాలేరు, ఏప్రిల్ 4 (వాయిస్ టుడే).....నేలకొండపల్లి మండలం అనంతనగరం గ్రామంలో 33/11కేవీ ఉపకేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.... రైతులకు, గృహ అవసరాలకు పారిశ్రామిక అవసరాలకు నాణ్యమైన విద్యుత్ తో పాటు, ఎటువంటి కరెంట్ కోతలు లేకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ లను మంజూరు చేసినట్లు తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసుకుని ప్రారంభించుకుంటామని అన్నారు. రాష్ట్రం అప్పులలో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, పేదల కన్నీళ్ళు తుడిచేందుకు పని చేస్తున్నామని అన్నారు. యాసంగిలో పండించిన సన్న వడ్లకు కూడా వానాకాలం లాగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని తెలిపారు. శ్రీరామ నవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, మొదటి దశలో బహు పేదలు నిర్మాణం చేసుకొని ఆ పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. రేషన్ కార్డుదారులకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, త్వరలో తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ నిరశన

10 నెలల గా మినీ అంగన్వాడీ టీచర్లు పూర్తి వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఎగణామం పై తీవ్ర అసంతృప్తి.

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ విమర్శ.

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 4 : తెలంగాణ రాష్ట్రం లో ఐసీడియస్ లో మినీ అంగన్వాడీ కేంద్రాలు లో పని చేస్తున్న టీచర్స్ రెండు రకాల పనులు వర్కర్ పని, టీచర్స్ పనులు చేస్తున్న సందర్భంగా అనేక పోరాటాలు నేపథ్యంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో లో 24 రోజుల సమ్మె భాగంగా కెసిఆర్. మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యమంత్రి 4వేల మినీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలు గా ప్రమోట్ చేస్తూ కేంద్రం ప్రభుత్వం కి లేఖ ఇచ్చి అనుమతి పొందిన సమయం లో ఎన్నికలు కోడ్ రావటం ప్రభుత్వం మార్పు జరిగి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావటం తో ఐసీడియస్ శాఖ మంత్రి సీతక్క ప్రమాణం అనంతరం తొలి సంతకం మినీ అంగన్వాడీ కేంద్రాలు ని మెయిన్ సెంటర్ లగ ప్రమోట్ చెసి జీవో ఇచ్చి అట్టి పదోన్నతి పొందిన వారికీ మంత్రులు, అయింది ఎమ్మెల్యే లు చేతులు మీదుగా ప్రమోషన్ కాపీ లు అందించారు పెరిగిన వేతనం 4 నెలలు పాటు 7650 నుండి 13650 రూపాయలు పెంచి ఇచ్చారు అని ఆ తరువాత నుండి గత 10 నెలలు గా పెంచిన జీతం 13650 ఇవ్వకుండా మల్ల హాఫ్ జీతం 7650 రూపాయలు ఇస్తున్నారు అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం తప్పడు చర్యల ను తప్పు బట్టారు. మంత్రి సీతక్క తోలి సంతకం కి ప్రభుత్వం లో విలువ లేదా అని ప్రశ్నించారు, ఈ సందర్భంగా కలెక్టర్ కి. జిల్లా ఐసీడియస్ పిడి కి సమస్యలు పై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గోనే మణి. జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, విజయ, సరస్వతి. భారతి, నీరజ, వినోద, లలిత, సరోజని పాల్గొన్నారు.

తుడుందెబ్బ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 4 : శుక్రవారం ఆదివాసి హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో కరపత్రాల ఆవిష్కరించడం జరిగింది .ఈ యొక్క కరపత్ర ఆవిష్కరణ తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు వట్టం కార్తిక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 12 ,13 ,14 తేదీలలో తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను కొమరం భీం పోరాట పురిటి గడ్డ అయిన జోధన్ ఘాట్ లో నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ యొక్క సభలను జిల్లాలోని ఆదివాసీలు విద్యార్థి సంఘం నాయకులు తుడుం దెబ్బ నాయకులు మహిళా నాయకులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ మహాసభల ద్వారా పోరాటాల ఫలితం అలాగే ముందు ముందు చేయాల్సిన కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు .ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దారబోయిన రమేష్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తంబళ్ల రవి, జిల్లా కార్యదర్శి పాయం నరసింహారావు, కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు పాయం లక్ష్మీనరసు , చుంచుపల్లి మండల అధ్యక్షులు కోరం కృష్ణ కీసర వెంకటేశ్వర్లు ,కొంద్రు రామకృష్ణ ,కొంద్రు రాములు ,దాది చంటి, సున్నం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

వాహన చోదకులు వాహన చట్టాలపై అవగాహన కల్పించిన పట్టణ సీఐ వరగంటి రవి

జమ్మికుంట ఏప్రిల్ 4 (వాయిస్ టుడే): ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను నివారించేందుకు జమ్మికుంట పట్టణ సీఐ శుక్రవారం రోజున వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు మరియు ఆర్ సి అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేక వాహనాలు నడుపుతున్న వాహనదారులను ముఖ్యంగా వాహనాలు నడుపుతున్న మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ తనిఖీల్లో పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులను స్టేషన్కు పిలిపించి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు అంతేకాకుండా వాహనచోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని మరియు వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలియజేశారు.